క్లుప్తంగా

జవాబుదారీతనంతో విధులు: సీఐ శంకర్‌రెడ్డి



బలరాంను అభినందిస్తున్న సీఐ శంకర్‌రెడ్డి

కొత్తూరు: ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా జవాబుదారితనంతో హుందాగా విధులు నిర్వహించాలని సీఐ శంకర్‌రెడ్డి కోరారు. కొత్తూరు పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన బలరాంను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రజల మన్ననలు పొందే విధంగా పోలీసులు, సిబ్బంది సేవలను విస్తరించుకోవాలన్నారు. సమస్యలతో స్టేషన్‌కు వచ్చే వారికి కాలయాపన లేకుండా న్యాయం చేయాలని సూచించారు. అప్పుడే ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరుగుతుందన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు, వ్యాపారులు, యువత పోలీసులకు సహకరించాలని కోరారు.

సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి

ఎంపీపీ రవీందర్‌యాదవ్



ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎంపీపీ రవీందర్‌యాదవ్

కేశంపేట: సబ్బండ వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ ఎల్లగనమోని రవీందర్‌యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలో ని వివిధ గ్రామాల వారికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్‌యాదవ్ మాట్లాడుతూ..బీఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులకు సాయం చే స్తుందన్నారు. మండల పరిధిలోని ఎక్లాస్‌ఖాన్‌పేట కు చెందిన సురేశ్‌కు రూ. లక్ష, దశరథ్‌కు రూ.21 వేలు, కృష్ణయ్యకు రూ.8వేలు, అల్వాల గ్రామానికి చెందిన అనూశకు రూ.21వేలు, మాధవికి రూ. 18,500లు, గీతకు రూ.24,500ల చొప్పున అర్హు లైన బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యు లు జమాల్‌ఖాన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్



రిలే నిరాహార దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

చేవెళ్ల: ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని కేసీఆర్ కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాడిగల్ల ప్రవీణ్‌కుమార్ మాదిగ అన్నారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ బీజేపీలు 29 సంవత్సరాలుగా వర్గీకరణను తేల్చకుండా మాదిగలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై చిత్తశుద్ధితో ఉండి కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి శివశంకర్, చేగురి వెంకటేశ్, మండల కన్వీనర్లు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు శేఖర్, చేవెళ్ల మహేందర్, గడ్డమీది శ్రీనివాస్, రవి, రమేశ్, మన్నెపాగ వంశీ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.5 లక్షల విరాళం

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు మున్సిపాలిటీ పాలకవర్గం రూ.5 లక్షల విరాళం అందించింది. ఆమగనల్లు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ రూ.5 లక్షల చెక్కును ఆమనగల్లు ఎస్‌ఐ బాల్‌రాంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, కౌన్సిలర్‌లు లక్ష్మణ్, కృష్ణనాయక్, కృష్ణయాదవ్, విజయ్‌కృష్ణ, నాయకులు శ్రీకాంత్‌సింగ్, శ్రీశైలం యాదవ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

గోలి శ్రీనివాస్‌రెడ్డికి సత్కారం

ఆమనగల్లు: రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన గోలి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం ఆమనగల్లు బీఆర్‌ఎస్ నాయకుడు రామకృష్ణ, చెన్నంపల్లి సర్పంచ్ శ్రీనయ్యలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుభాశ్, తిరుపతయ్య, గోరటి శ్రీనివాస్, శివకుమార్, నాగులునాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని వాడవాడలా నవరాత్రి ఉత్సవాలను జరుపుకునేందుకు భక్తులు గణనాథుడిని ప్రతిష్టించారు. చిన్న, పెద్ద తేడాలేకుండా ప్రత్యేకంగా మండపాలను ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆయా మండపాల వద్ద ప్రత్యేక గస్తీ నిర్వహిస్తున్నారు. – సాక్షి నెట్‌వర్క్



నందిగామ: అప్పారెడ్డి గూడలో ప్రత్యేక పూజలు చేస్తున్న డీసీపీ నారాయణ రెడ్డి



చేవెళ్ల: రచ్చబండ వద్ద పూజలో పాల్గొన్న నాయకులు, భక్తులు



షాబాద్: తాళ్లపల్లిలో పూజలో అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు



షాద్‌నగర్: న్యూసిటీ కాలనీలో పూజలో పాల్గొన్న భక్తులు



నందిగామ: నర్సప్పగూడలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

గ్యారెంటీ కార్డుతో ప్రజల్లోకి కాంగ్రెస్

- రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జాతీయ అధ్యక్షురాలు మీనాక్షి నటరాజన్
- బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిందేమిలేదు



మాట్లాడుతున్న మీనాక్షినటరాజన్

చేవెళ్ల: కాంగ్రెస్ 6గ్యారెంటీ కార్డు ప్రకటనతో ప్రజల్లోకి వెళ్తుందని, అధికారంలోకి తీసుకరావడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలు, మధ్యప్రదేశ్ మాజీ ఎంపీ, చేవెళ్ల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. సోమవారం అంబేడ్కర్ విగ్రహం నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అట్లాస్ మినీ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం నాయకులు చింపుల సత్యనారాయణరెడ్డి, వసంతం, భీంభరత్, రాచమొల్ల సిద్దేశ్వర్‌ల ఆధ్వర్యంలో గ్యారెంటీకార్డులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ తుక్కుగూడలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అదినాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యాంరెటీ పథకాలతో పాటు ముందుగా ప్రకటించిన డిక్లరేషన్‌లను ప్రజల్లోకి తీసుకపోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ ఈ గ్యారెంటీకార్డులను తీసుకవచ్చారని వీటిని తప్పకుండా అమలు చేసి తీరుతామని ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత బీఆర్‌ఎస్ చేసిందేమిలేదన్నారు. రాష్ట్రంలో ఒకే కుటుంబంలోని వారు కీలక మంత్రి పదవులు తీసుకొని వారి కనుసన్నల్లోనే రాష్ట్రాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. కోట్లు రూపాయల దోచుకుంటున్నారని మండిపడ్డారు. ఈ సారి కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షురాలు, సర్పంచ్ శైలజ, సత్యనారాయణరెడ్డి, సున్నపు వసంతం, పామెన భీంభరత్, రాచమొల్ల సిద్దేశ్వర్ ఉదయ్‌మోహన్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పడాల వెంకటస్వామి, ఆంజనేయులు, ప్రతాప్‌రెడ్డి, డీవీఆర్, ఆగిరెడ్డి, మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మద్దెలమ్మ బోనాలు

షాద్‌నగర్‌రూరల్: 'మద్దెలమ్మ తల్లీ.. మమ్మల్ని చల్లంగా చూడమ్మా' అని పద్మశాలీయులు అమ్మవారి ని వేడుకున్నారు. మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి శివారులో మద్దెలమ్మ దేవతకు ప్రతీ సంవత్సరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వినాయక చవితి తరువాత రోజు మద్యలమ్మతల్లి బోనాలను నిర్వహిస్తామన్నారు. 40 ఏళ్లుగా మద్దెలమ్మతల్లి బోనాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఉత్సవాలలో సంఘం అధ్యక్షుడు కోట జనార్దన్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ఒగ్గకిశోర్, అంజయ్య, రామస్వామి, శ్రీనివాస్, రాములు, కృష్ణ, నర్సింలు, మహేశ్, రవీందర్, శివకుమార్, యాదయ్య, హరికుమార్, శ్రీనివాస్, సురేశ్, మల్లేశ్, రమేశ్, ప్రభాకర్, ఆంజనేయులు, బాలు, రమేశ్, రవి తదితరులు పాల్గొన్నారు.

టీబీ నివారణకు ప్రత్యేక చర్యలు

డిప్యూటీ డీయంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి



మొగిలిగిద్దలో మాట్లాడుతున్న డాక్టర్ జయలక్ష్మి

షాద్‌నగర్: టీబీ వ్యాధి నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ డీయంహెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి తెలిపారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట, మొగిలిగిద్ద గ్రామాల్లోని సబ్ సెంటర్లను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. మొగిలిగిద్ద సబ్ సెంటర్‌లో టీబీ బారిన పడిన విషయాన్ని ఆమె గుర్తించారు. అనంతరం డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జలుబు, జ్వరం ఉండి నోటి నుంచి తెమడ వస్తున్నట్లయితే వెంటనే సమీపంలోని వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ క్రమంలో వ్యాధిగ్రస్తులు తెమడ పరీక్షతో పాటు ఎక్స్‌రే తీయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధి విషయంలో అశ్రద్ధగా ఉంటే మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వ్యాధి నివారణకు ఖచ్చితమైన మందులు ఉన్నాయన్నారు. ఆరు నెలల పాటు విధిగా మందులు వాడితే టీబీ నయం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, వైద్యులు ప్రవీణ, సంధ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్య మహిళను సద్వినియోగం చేసుకోండి

కొందుర్గు: మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఆరోగ్య మహిళా ఏర్పాటుచేసిందని, ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ జయలక్ష్మి సూచించారు. మంగళవారం ఆమె కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. అనంతరం అక్కడ రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంలో మహిళా వైద్యులే ఉంటారని, మహిళలు తమ ఆరోగ్య సమస్యను వివరంగా చెప్పుకోవాలన్నారు. ఎలాంటి వ్యాధులున్నా గుర్తించి వైద్య పరీక్షలు చేస్తారన్నారు. అవసరమున్న వారికి రక్త నమూనాలు సేకరించి కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి పంపి రక్త పరీక్షలు చేయిస్తామన్నారు. పరీక్షల అనంతరం వైద్య చికిత్సలు అందజేస్తారాన్నరు. డాక్టర్ అమ్రిత జోసెఫ్, డాక్టర్ తబుసుమ్, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీనివాసు, సూపర్‌వైజర్లు ప్రభులింగం, లుదియా, మెర్లిన్, ఫార్మసిస్టు గోపాలకృష్ణ, ల్యాబ్ టెక్నిషియన్ వెంకటముని, అశ్వాక్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కొత్తూరు: మున్సిపాలిటీల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్, కుమ్మరిగూడలో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పట్టణీకీకరణను ప్రోత్సహిస్తు మేజర్ పంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చిందన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీలకు నిధులను అధికంగా మంజూరు చేస్తుందన్నారు. పారిశుద్ధ్య నివారణలో భాగంగా అన్ని కాలనీల్లో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లను ఏర్పాటు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతీ ఇంటికి స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి..

సీఎస్ఆర్‌లో భాగంగా డీపీ వరల్డ్ గోదాముల నిర్వాహకులు రూ.25 లక్షలతో మురుగునీటి సరఫరాలో అడ్డంకులను తొలగించే వాహనాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. డీపీ వరల్డ్ సంస్థను ఆదర్శంగా తీసుకుని ఇతర పరిశ్రమలు కూడా గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, వైస్‌చైర్మన్ రవీందర్, కమిషనర్ వీరేందర్, సత్యనారాయణ, దేవేందర్‌యాదవ్, కౌన్సిలర్లు మాధవి, శంకరయ్య, సుధాకర్, సురేశ్, రమేశ్, నర్సింహారెడ్డి, డీపీవరల్డ్ సంస్థ నిర్వాహకులు డిపిన్, అమృతేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు విధుల్లో చేరిక

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం జెడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులను బదిలీ చేసింది. పాపిరెడ్డిగూడ జెడ్పీహెచ్‌ఎస్ నుంచి వెంకటయ్యగౌడ్‌ను, నాగారం జెడ్పీ పాఠశాలకు, కేశంపేట జెడ్పీహెచ్‌ఎస్ నుంచి రసూల్‌ను, చించోడ్ జెడ్పీహెచ్‌ఎస్‌కు, కొత్తపేట జెడ్పీహెచ్ నుంచి మనోహర్‌ను కిషన్‌నగర్‌కు, వేములనర్వ జెడ్పీహెచ్‌ఎస్ నుంచి సునీతను, మధురాపూర్‌కు, కాకునూర్ జెడ్పీహెచ్‌ఎస్ నుంచి మహ్మద్ ఇలియస్‌ను, ఉర్సోళ్లకు నిర్దవెల్లి జెడ్పీహెచ్‌ఎస్ నుంచి గోపాల్‌ను అలియాబాద్‌కు బదిలి చేశారు. కొత్తపేట జెడ్పీ ఉన్నతపాఠశాలకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి నుంచి చంద్రశేఖర్, కేశంపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు మన్సూరాబాద్ నుంచి విద్యావతి విధుల్లో చేరారు. పాపిరెడ్డిగూడ, నిర్దవెల్లి, వేములనర్వ, కాకునూర్ గ్రామాల పాఠశాలలకు ప్రభుత్వం ప్రధానోపాధ్యాయులను కేటాయించలేదు.

ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతల స్వీకరణ

చేవెళ్ల: విద్యాశాఖ ప్రకటించిన ఉపాధ్యాయ బదిలీల్లో భాగంగా చేవెళ్ల మండలానికి 14 మంది ప్రధానోపాధ్యాయులను కేటాయించారు. ఈ సందర్భంగా సోమవారం వారు ఆయా పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించారు. చేవెళ్ల మండలంలోనే పనిచేసిన లక్ష్మీ, గోపాల్‌లకు ఇదే మండలంలోనే వేరే పాఠశాలలకు బదిలీ చేశారు. విద్యాశాఖ ఆదేశాలతో ప్రధానోపాధ్యాయులు సోమవారం విధుల్లో చేరారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



చేవెళ్ల: సమ్మె చేస్తున్న ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు



కేశంపేట: సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

చేవెళ్ల: అంగన్‌వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తోందని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మండిపడ్డారు. మంగళవారం మండలకేంద్రానికి వచ్చిన ఫుడ్ పంపిణీ కార్గో బస్సును అంగన్‌వాడీలు అడ్డుకొని నిరసన తెలిపారు. మండలకేంద్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సున్నపు వసంతం, పీఏసీఎస్ చైర్మన్‌లు వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, డీసీసీ నాయకులు ఆగిరెడ్డి, పెంటయ్యగౌడ్, మధుసూదన్‌గుప్తా, శ్రీనివాస్, వీరందర్‌రెడ్డి, మద్దెల శ్రీనివాస్, అబ్రహం లింకన్, రాజ మహేంద్రవర్మ, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేశంపేటలో..

కేశంపేట: మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రతను కల్పించి పనికి తగిన వేతనం అందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జయమ్మ, స్వప్న, రంగమ్మ, సుమల్య, శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్లకు పనికి వేతనం



కొందుర్గు: తహసీల్దార్ రమేశ్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆశావర్కర్లు

సంఘం జిల్లా కోశాధికారి లలిత



షాద్‌నగర్: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఆశాలు

షాద్‌నగర్: ఆశా వర్కర్లకు ప్రభుత్వం పనికి సరిపడా వేతనాలు ఇవ్వాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి లలిత డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా వర్కర్లు తహసీల్దార్ పార్థసారథికి వినతిప్రతంతో పాటు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా లలిత మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటూ చాలీచాలని వేతనాలు ఇస్తుందన్నారు. ఈ విషయంలో వారు దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాన్ని రూ.18వేలకు పెంచాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కీర్తన, పార్వతీ, పావని, మహేశ్వరీ, మల్లేశ్వరీ, మౌనిక, షకీలా, మాధవి, అరుందతి, స్వరూప, శ్రీదేవి, పుష్ప పాల్గొన్నారు.

కొందుర్గులో..

కొందుర్గు: గ్రామీణప్రాంతాల్లో వైద్య సేవలకు సహాయ సహకారాలు అందిస్తున్న ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ హాజరై మాట్లాడారు. కనీసం నెలకు రూ.18 వేలు అందించాలని డిమాండ్ చేశారు.

శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు

ఘనంగా చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



చేవెళ్ల: శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి



మొయినాబాద్ రూరల్: రంజిత్‌రెడ్డికి కేక్ తినిపిస్తున్న పార్టీ నాయకులు

చేవెళ్ల: చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా శ్రీలక్ష్మీవేంకటేస్వారస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సోమవారం ఆయన జన్మదినం సందర్భంగా చేవెళ్లలోని ఆలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పుష్కరిణీ వద్ద మొక్కలు నాటారు. అనంతరం రంజిత్‌రెడ్డికి మండల బీఆర్‌ఎస్ నాయకులు, షాబాద్ నాయకులు భారీ గజమాలతో సన్మానించి, ర్యాలీ నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

యువత అన్ని రంగాల్లో ముందుండాలి

మొయినాబాద్ రూరల్: యువత అన్ని రంగాల్లో ముందుండాలని చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు రంజిత్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి సమీపంలో క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, మెతుకు ఆనంద్, ఆరికేపుడి గాంధీ పాల్గొని ఎంపీకి శుభకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, దారెడ్డి వెంకట్‌రెడ్డి, ఈగ రవీందర్‌రెడ్డి, జయవంత్, రవియాదవ్ పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం..

రక్తదానంతో ప్రాణాన్ని కాపాడొచ్చని ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు సీతారెడ్డిలు పేర్కొన్నారు. సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమ్మరి రాము, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తదానం ఉపయోగపడుతుందన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తాం



కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్‌ఎస్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు

చేవెళ్ల: కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తీసుకొస్తామని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కెఎల్‌ఆర్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని ఆయన నివాసంలో ముడిమ్యాల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్, బీజేపీకి చెందిన వార్డు సభ్యులు, మాజీ సభ్యులు యువకులు ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కెఎల్‌ఆర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తోందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు రోజురోజుకు ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, నియోజకవర్గం నాయకులు సున్నపు వసంతం, పామెన భీంభరత్, పీఏసీఎస్ చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, పీసీసీ నాయకులు జనార్ధన్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు వాజీద్, మధుసూదన్‌గుప్తా, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు. పార్టీలో చేరిన యువకులు మాజీ ఉప సర్పంచ్ ఊరడి సంజీవ, సతీష్, 5వ వార్డు సభ్యుడు శివకుమార్, 2వార్డు సభ్యుడు ఎండీ ఆరిఫ్, బీజేపీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రామ్‌చందర్, మహేందర్‌గౌడ్, శివకుమార్, శ్రీనివాస్‌గౌడ్, నాగేందర్, శ్రీను, క్రిష్ణ, యాదయ్య, నర్సింలు, ఊరడి విజయ్ కుమార్, ప్రవీణ్‌కుమార్, రజనీకాంత్, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.